1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 317 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 13 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 317 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 13 November 2025 PAGES : 8 PRICE : 3/-

## ధర్మవరంలో జనసేనలో చేరిన 100 కుటుంబాలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 12)
జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ధర్మవరం పట్టణంలో పలువురు ఆ పార్టీలో చేరారు. పట్టణంలోని 36వ వార్డు కొత్తపేట, శాంతినగర్‌కు చెందిన డ్వాక్రా సంఘాల సభ్యులు, మహిళలు సహా సుమారు 100 కుటుంబాలు బుధవారం జనసేన తీర్థం పుచ్చుకున్నాయి. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం -మిగతా 2లో

## నమో అంటే.. నాయుడు, మోదీ కలయిక: ఏపీ మంత్రి లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 12)
నమో అంటే నరేంద్రమోదీ మాత్రమే కాదు.. నాయుడు, మోదీ కలయిక అని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. బుధవారం దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు ఏపీని ఎంచుకోవడానికి మూడు కీలక కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, వేగవంతమైన ప్రక్రియ, ఎకో సిస్టమ్ అని వివరించారు. మంచి సంబంధాలు -మిగతా 2లో

## మోదీ డిగ్రీ వివరాలపై స్పందించండి... ఢిల్లీ వర్సిటీకి హైకోర్టు నోటీసులు

అభ్యంతరాలు చెప్పేందుకు వర్సిటీకి 3 వారాల గడువు
సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీళ్లు
పిటిషనర్లలో ఆప్ నేత సంజయ్ సింగ్, ఆర్టీఐ కార్యకర్త నీరజ్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 12)
ప్రధాని నరేంద్ర మోదీ బ్యాచిలర్ డిగ్రీ వివరాలకు సంబంధించిన వివాదంలో ఢిల్లీ హైకోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో దాఖలైన అభ్యర్థనలపై తమ స్పందన, అభ్యంతరాలను తెలియజేసేందుకు ఢిల్లీ యూనివర్సిటీకి మూడు వారాల సమయం ఇచ్చింది. ప్రధాన న్యాయమూర్తి దేవేందర్ కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావులతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.
ప్రధాని మోదీ డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) ఇచ్చిన ఉత్తర్వులను గత ఆగస్టులో సింగిల్ జడ్జి కొట్టివేశారు. ఆ తీర్పును సవాల్ చేస్తూ ఆర్టీఐ కార్యకర్త నీరజ్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్, న్యాయవాది మొహమ్మద్ ఇర్షద్ సహా పలువురు నాలుగు వేర్వేరు అప్పీళ్లను దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై ధర్మాసనం విచారణ చేపట్టింది.గత ఆగస్టు 25న సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులో, ప్రధాని ప్రజా జీవితంలో ఉన్నందున ఆయన వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఉంటుందని, సమాచారంతో సంచలనం సృష్టించడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ తీర్పునే పిటిషనర్లు ప్రస్తుతం డివిజన్ బెంచ్ ముందు సవాల్ చేశారు.వాస్తవానికి, ఆర్టీఐ కార్యకర్త నీరజ్ దరఖాస్తు మేరకు, 1978లో బీఏ ఉత్తీర్ణులైన విద్యార్థుల రికార్డులను పరిశీలించాలని సీఐసీ 2016 డిసెంబర్ 21న ఢిల్లీ -మిగతా 2లో



# 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు

## సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 12)
మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసే బాధ్యత తనదని సీఎం చంద్రబాబు అన్నారు. 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఏపీలో 3 లక్షల ఇళ్ల గృహప్రవేశాలకు సీఎం శ్రీకారం చుట్టారు. అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు ఇంటి తాళాలు అప్పగించారు. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో గృహ ప్రవేశాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఇల్లు అంటే నాలుగు గోడలు కాదు.. భవిష్యత్తుకు భద్రత. పేదలకు తొలిసారి పక్కా ఇళ్లు నిర్మించిన వ్యక్తి ఎన్టీఆర్. కూడు, గూడు, దుస్తులు.. నినాదంతో పుట్టిన పార్టీ.. తెదేపా. ఇళ్ల లబ్ధిదారులు అందరికీ అభినందనలు. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లు అప్పగిస్తున్నాం. మళ్లీ ఉగాది నాటికి మిగతావి పూర్తి చేసి అప్పగిస్తాం. ఇది పేదల ప్రభుత్వం.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తాం. ఉగాది నాటికి 5.9 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తాం.ఇళ్లపై సౌరఫలకాలు పెట్టుకునేలా ప్రోత్సహిస్తాం. నివాసాలపై, పొలాల్లో కరెంటు తయారు చేయిస్తున్నాం. సౌర, పవన, జల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాం. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే మనకే కష్టం. వైకాపా పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయాం. -మిగతా 2లో



## అమృత్ పథకం నిధులు విడుదల చేయండి నిర్మలా సీతారామన్‌ను కోరిన మంత్రి నారాయణ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 12)
దిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ.. ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. మున్సిపల్ శాఖకు సంబంధించి కేంద్ర పథకాల ద్వారా రావాల్సిన నిధుల కేటాయింపు, విడుదలపై ఆయన కేంద్రమంత్రితో చర్చించారు. అమృత్ పథకం నిధులు, 15వ ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరారు. మంత్రి నారాయణ విజ్ఞప్తిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు.

## పేదలకు సెంటు స్థలమే ఇచ్చి.. జగన్ మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో.: మంత్రి అనగాని

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 12)



నేడు పేదల సొంతింటి కల సాకారమవుతున్న చరిత్రాత్మక రోజు అని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అందరికీ సొంతిల్లు ఉండాలన్న ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి వల్ల 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి అందిస్తున్నట్లు వివరించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా నిర్మాణంలో జాప్యం లేకుండా పూర్తి చేసినట్లు చెప్పారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా ఏపీ ప్రభుత్వం సాయం అందజేస్తుందని పేర్కొన్నారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం తమ లక్ష్యమని చెప్పారు. పేదలందరికీ ఇళ్లని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్ భారీ దోపిడీకి తెరలేపారని విమర్శించారు. పేదవాడి ఇంటికి సెంటు స్థలమే ఇచ్చి ఆయన మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో సేదతీరారని దుయ్యబట్టారు.

## స్వచ్ఛతలో విశాఖ పోర్టుకు ప్రథమస్థానం




(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 12)
స్వచ్ఛ కార్యక్రమాల్లో విశాఖ పోర్టు అథారిటీ (వీపీఏ) సత్తా చాటింది. దేశంలోని పరిశ్రమల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ముంబయిలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ చేతుల మీదుగా పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు స్వచ్ఛ అవార్డు స్వీకరించినట్లు మంగళవారం పోర్టు వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా అంగముత్తు మాట్లాడుతూ... "పోర్టులో పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. కేంద్ర సూచనలతో -మిగతా 2లో

## ఈ నెల 21లోగా హాజరవుతా... సీబీఐ కోర్టుకు తెలిపిన జగన్

### యూరప్ పర్యటన తర్వాత నవంబర్ 14న హాజరుకావాలన్న కోర్టు
### తొలుత వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరిన జగన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 12)
అక్రమాస్తుల కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , వైసీపీ అధినేత జగన్ ఈ నెల 21వ తేదీలోగా హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు ఎదుట హాజరుకానున్నారు. ఈ మేరకు ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ దాఖలు చేసిన మెమోను జగన్ ఉపసంహరించుకున్నారు.వివరాల్లోకి వెళితే, అక్టోబర్‌లో యూరప్ పర్యటనకు వెళ్లేందుకు జగన్‌కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక నవంబర్ 14న కచ్చితంగా వ్యక్తిగతంగా హాజరుకావాలని షరతు విధించింది. ఈ గడువు సమీపిస్తున్న వేళ, ఈ నెల 6న వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ ఆయన మెమో దాఖలు చేశారు.మంగళవారం ఈ మెమోపై సీబీఐ ప్రధాన కోర్టు న్యాయమూర్తి డాక్టర్ టి.రఘురాం విచారణ చేపట్టారు. జగన్‌కు మినహాయింపు ఇవ్వడాన్ని ఈ సందర్భంగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. బెయిల్ షరతుల ప్రకారం ప్రతి విచారణకు ఆయన హాజరుకావాల్సిందేనని స్పష్టం చేస్తూ కౌంటర్ దాఖలు చేసింది. దీనిపై జగన్ తరఫు న్యాయవాది జి. అశోక్‌రెడ్డి -మిగతా 2లో



## 200 ఐఈడీ బాంబులు.. 26/11 తరహా దాడులకు కుట్రలు..

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,నవంబర్ 12)
దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వీరిలో టార్గెట్ లిస్ట్‌లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్ వంటి ఇతర ప్రముఖ కట్టడాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకోసం భారీగా బాంబులను కూడా తయారుచేస్తున్నట్లు పేర్కొన్నాయి.ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. -మిగతా 2లో

## రహదారి భద్రతా నియమాలపై డ్రైవర్ల యొక్క ఆరోగ్య పరిస్థితులపై అవగాహన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 12)

డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాల మేరకు బుధవారం ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులు, స్కూలు, కాలేజి బస్సుల డ్రైవర్లకు ఉప రవాణా కమీషనర్ వారి కార్యాలయంలో రహదారి భద్రతా నియమాలపై , డ్రైవర్ల యొక్క ఆరోగ్య పరిస్తితులపై అవగాహన కార్యక్రమం కిమ్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్, ఒంగోలు వారి సౌజన్యముతో హెల్త్ చెక్ అప్ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది బస్సు డ్రైవర్లు హాజరయ్యారు. వారికి కిమ్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ డాక్టర్లు హైదంవి, ఆప్తమాలజిస్ట్, డాక్టర్ రామాంజ నేయులు, జనరల్ మెడిసిన్, వారి సిబ్బందిచే షుగర్, ఈసీజీ, బ్లడ్‌టెస్ట్, ఐటెస్ట్, జనరల్ హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులు, స్కూలు, కాలేజి బస్సుల డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలు, వాహనము నడుపునపుడు తీసుకోవలసిన జాగ్రతలు తదితర అంశముల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోటార్ వాహన తనిఖీ అధికారులు మరియు సహాయ, మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ప్రత్యేకంగా కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులు అన్నీ కూడా ఫైర్ ఎగ్జింగిషర్ ఫైర్ అలారం సిస్టము, ఫైర్ డిటెక్షన్ సర్ప్రైస్ సిస్టం, కలిగి ఉండాలని ఎమర్జెన్సీ ద్వారం వద్ద ఎటువంటి సీట్లు కానీ స్లీపర్ కానీ ఉన్న యెడల వాటిని వెంటనే తొలగించవలసినదిగా, మద్యం సేవించి వాహనములు నడిపిన యెడల తగు చర్యలు తీసుకోనబడునని ఆదేశములు ఇవ్వడం జరిగినది. నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు పొగ మంచు ఉంటుందన్నారు. కనుక అతి వేగంతో వాహనాలను నడపరాదని ఆదేశాలివ్వడం జరిగింది. ఈ సమావేశంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు కె రామచంద్రరావు, ఏ కిరణ్ ప్రభాకర్, ఎల్ సురేంద్ర ప్రసాద్, ఎన్ జగదీష్, సహాయ మోటారు వాహన తనిఖీ అధికారులు కే జయ ప్రకాష్, యు ధర్మేంద్ర, మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు: సీఎం చంద్రబాబు

కూటమి ప్రభుత్వంలో రాయలసీమలో 90 శాతం రాయితీకి డ్రిప్ పరికరాలు ఇచ్చాం. నిన్న ప్రకాశం జిల్లా కనిగిరిలో 97 పరిశ్రమలకు పునాది వేశాం. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలి.

**నదుల అనుసంధానం నా జీవితాశయం :** రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఇక్కడ చదువుకున్న పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు వస్తాయి. వర్క్‌ఫ్రం హోమ్ కింద ఇక్కణ్నుంచే పని చేసుకోవచ్చు. ఎక్కడి వాళ్లకు అక్కడే ఉద్యోగాలు కల్పిస్తాం. శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తిచేసే బాధ్యత నాది. చెరువులన్నీ నింపి భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యం. నదుల అనుసంధానం నా జీవితాశయం. దీని వల్ల రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు అందుతాయి. తాగునీటి ప్రాజెక్టులపై ఏనాడూ నిర్లక్ష్యంగా ఉండను" అని చంద్రబాబు తెలిపారు.

## నమో అంటే.. నాయుడు, మోదీ కలయిక: ఏపీ మంత్రి లోకేశ్

నెలకొల్పుతున్నందునే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. "పెట్టుబడులకు వేగవంతమైన సౌకర్యాల కల్పన కీలకమన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు ఏపీని ఎంచుకున్నాయి. ఐటీ, తయారీ, సేవలు, పర్యాటక రంగాలు చాలా కీలకం. లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పలు రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తోంది. వికసిత్ భారత్ విజన్ మేరకు ముందుకు సాగుతున్నాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా సాగుతున్నాం. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ప్రగతి దిశగా పయనిస్తున్నాం. విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగుతోంది. సదస్సు నిర్వహణకు ఏపీకి అవకాశమిచ్చిన సీఐఐకి ధన్యవాదాలు. ప్రభుత్వం, విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులకు ఇదో అవకాశం. క్వాంటమ్, ఏఐ, మెటీరియల్ సైన్స్ తదితర రంగాల్లో మంచి అవకాశాలున్నాయి. సీఐఐ సదస్సులో 410 ఎంవోయూలు జరుగుతాయని భావిస్తున్నాం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. పెట్టుబడుల ద్వారా 7.5లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి" అని లోకేశ్ తెలిపారు.

## ధర్మవరంలో జనసేనలో చేరిన 100 కుటుంబాలు

మధుసూదన్ రెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోటిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీపై నమ్మకంతో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ కేవలం ఒక రాజకీయ వేదిక కాదని, ప్రజల ఆశలు, ఆశయాలకు ప్రతీక అని ఆయన అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తాను నిరంతరం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు."కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా, ఏ సమస్య ఎదురైనా నేను ముందుండి పరిష్కరిస్తాను. నేను నిరంతరం మీకు అందుబాటులో ఉంటాను" అని మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్టీలో కొత్తగా చేరిన సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పవన్ కల్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోదీ డిగ్రీ వివరాలపై స్పందించండి... ఢిల్లీ వర్సిటీకి హైకోర్టు నోటీసులు

యూనివర్సిటీని ఆదేశించింది. ప్రధాని మోదీ అదే సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేశారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తున్నారు. కేసు తదుపరి విచారణను 2026 జనవరి 16వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

## స్వచ్ఛతలో విశాఖ పోర్టుకు ప్రథమస్థానం

మొక్కలు నాటించి, సఫాయి మిత్రసురక్ష వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశాం. ఉద్యోగులు, వ్యాపార భాగస్వాములు, పీపీపీ నిర్వాహకులు, కార్మిక సంఘాల నాయకుల సహాయ, సహకారాలతో లక్ష్యాలు సాధిస్తున్నాం.." అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్, చీఫ్ ఇంజినీర్ ఎస్ఎస్ఆర్‌సీ మూర్తి, సీఎంఈ రాంప్రసాద్, సీఎంఓ డాక్టర్ ఎస్.ఉషాదేవి పాల్గొన్నారు.

## 200 ఐఈడీ బాంబులు.. 26/11 తరహా దాడులకు కుట్రలు..

ఇందులోభాగంగానే పలు అనుమానితులు, నిందితులను విచారించి వారి నుంచి కూపీ లాగుతున్నారు. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. దిల్లీలో వరుస పేలుళ్ల కోసం ఉగ్రవాదులు జనవరి నుంచి పథక రచన చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం.ఈ టెర్రర్ మాడ్యూల్ అత్యంత శక్తిమంతమైన 200 ఐఈడీలను సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. దిల్లీలోని ఎర్రకోట, ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం సహా దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద పేలుళ్లకు పాల్పడాలని వీరు కుట్ర పన్నుతున్నట్లు తెలిపాయి.

ఈ టెర్రర్ మాడ్యూల్‌పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక, దిల్లీలో పేలుడు జరిగిన ప్రాంతం నుంచి 40 నమూనాలను ఫోరెన్సిక్ అధికారులు సేకరించారు. ఇందులో కూడా అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లతో పాటు అత్యంత శక్తిమంతమైన మరో పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు.దిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది. జమ్మూకశ్మీర్, దిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది. బుధవారం సాయంత్రం ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్‌తో ఎన్ఐఏ డీజీతో కీలక భేటీ నిర్వహించనున్నారు.

## ఈ నెల 21లోగా హాజరవుతా... సీబీఐ కోర్టుకు తెలిపిన జగన్

వాదనలు వినిపిస్తూ... హైకోర్టు గతంలోనే ఆయనకు హాజరు నుంచి మినహాయింపు ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయడం అధికార యంత్రాంగానికి ఇబ్బందికరమనే ఉద్దేశంతోనే మినహాయింపు కోరామని, అంతేకానీ కోర్టుకు హాజరయ్యేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వివరించారు.అనంతరం, తాము ఈ నెల 21వ తేదీలోగా కోర్టు ముందు హాజరవుతామని పేర్కొంటూ కొత్త మెమో దాఖలు చేస్తున్నట్లు న్యాయవాది తెలిపారు. ఈ వాదనలు విన్న న్యాయమూర్తి, గతంలో దాఖలు చేసిన మినహాయింపు మెమోను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## వైద్య కళాశాల ప్రైవేటీకరణ దుర్మార్గం

### మార్కాపురం పట్టణంలో వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం

### మాజీ ఎమ్మెల్యే అన్న ధ్వజం

### వైయస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 12)

పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకు ఉద్దేశించిన వైద్య కళాశాలలను ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేయాలన్న సీఎం చంద్రబాబు ఆలోచన అత్యంత దుర్మార్గమైందని, దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్న రాంబాబు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట్‌రెడ్డి బుధవారం ఆ పార్టీ నేతలతో ప్రజా ఉద్యమ ర్యాలీ నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్సిపి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పట్నంలోని కోర్ట్ సెంటర్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయానికి వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలే జీల నిర్మాణాలను చేపట్టి, అందులో 7 కాలేజీలను దాదాపుగా పూర్తి చేశామని గుర్తుచేశారు. రాష్ట్రంలో బడాబాబులకు ఒక్క రూపాయికే ఎకరా భూమి చొప్పున కట్టబెడుతున్న కూటమి ప్రభుత్వానికి మెడికల్ కళాశాలల కోసం నిధులు కేటాయించే పరిస్థితి లేకపోవడం అత్యంత దారుణమన్నారు. ఏడాదికి రూ. వెయ్యి కోట్లు ఖర్చు చేస్తే కొన్ని కోట్ల మంది పేదలకు ఆధునిక వైద్యం, పేద విద్యార్థు లకు వైద్య విద్య అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈనెల 28న గోపాలపురం నియోజకవర్గ కేంద్రంలో వైఎ స్సార్ సీపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనలు చేపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఏ వన్ గ్లోబల్ కళాశాల చైర్మన్ షంషీర్ అలీ బేగ్, మండల పార్టీ కన్వీనర్ చెంచిరెడ్డి, జడ్పిటిసి బాపన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రఫీ, మాజీ మార్కెట్ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, మాజీ డైరెక్టర్ కొండయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## బల్క్ డ్రగ్ పార్క్‌కు సానుకూలత ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

### డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 12)

కనిగిరిలో ప్రారంభమైన ఎమ్ఎస్ఎంఈ పార్క్‌లో బల్క్ డ్రగ్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక భూమి కేటాయించాలని బల్క్ డ్రగ్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇటీవల కోరిన విషయం తెలిసిందే. ఈ మేరకు బీడీఎంఏఐ నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తి పై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించి, బల్క్ డ్రగ్ పార్క్ ప్రతిపాదనను సీరియస్‌గా పరిగణనలోకి తీసుకున్నారు. సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, ఈ అంశంపై మరింత విస్తృతంగా చర్చించేందుకు ఎగ్జిక్యూటివ్ బాడీని కలవమని సూచించారు. సీఎం స్పందన పై డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. పరిశ్రమల అభివృద్ధి పట్ల సీఎం చంద్రబాబు చూపుతున్న శ్రద్ధ ప్రశంసనీయమన్నారు. బల్క్ డ్రగ్ పరిశ్రమలకు ప్రత్యేక స్థల కేటాయింపు అత్యవసరమని, ఇది చిన్న మరియు మధ్య తరహా యూనిట్ల అభివృద్ధికి దోహదం చేస్తుందని డాక్టర్ ఏలూరి వివరించారు. గతంలో విశాఖపట్నంలో బల్క్ డ్రగ్ పార్క్‌ను ఏర్పాటు చేయడంలో సీఎం చంద్రబాబు చూపిన విజన్ దేశవ్యాప్తంగా అనేక పార్కుల స్థాపనకు మార్గదర్శకమైందని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఉన్న పార్కుల్లో భూమి ధరలు అధికంగా ఉండటం, పర్యావరణ పరిమితులు, స్థలాభావం వంటి సమస్యల వల్ల కొత్త యూనిట్లు స్థాపనకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో, కనిగిరి ఎమ్ఎస్ఎంఈ పార్క్ పరిధిలో 500 నుండి 1000 ఎకరాల భూమిని బల్క్ డ్రగ్ యూనిట్లకు కేటాయించి, రహదారులు, విద్యుత్, నీటి వనరులు వంటి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి లకు అలాగే అధికారులకు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## తుఫాన్ వరద బాధితులకు డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

### నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 12)

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డిబిఆర్‌సి ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు పట్టణంలోని తుఫాన్ నగర్ (ఎరుకుల కాలనీ) మొందా తుఫాన్ వరద బాధితులకు నిత్యవసర సరుకులను ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. డిబిఆర్ సి ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మేయర్ సుజాత మాట్లాడుతూ ఎలాంటి ఆధారం లేని పేదలకు ముఖ్యంగా కార్పొరేట్ పరిధిలోని తుఫాన్ నగర్ ఎరుకల కాలనీ వాసులకు రెండు నెలలకు సరిపడా 2 వేలు విలువగల సరుకులను దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్ సి)ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ చేయడం చాలా అభినందనీయమన్నారు. ఇటీవల తుఫాను కారణంగా ఈ కాలనీలో కి వరద నీరు ఎక్కువ రావటంతో కాలనీ మునిగి ఇళ్ళల్లోకి నీరు వచ్చి అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. వారికి ముందస్తుగా ఆ సమయంలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఇలాంటి వారికి డిబిఆర్‌సి వారు సహాయం చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ రాష్ట్రాన్ని అతలాకుతం చేసిందని మన ఒంగోలు పట్టణంలో వరద నీరు ఎక్కువ రావడంతో అనేక కాలనీలు నీట మునిగిన అన్నారు. అందులో ముఖ్యమైనది ఎలాంటి ఆధారం లేని వేస్ట్ పిక్కర్స్ కూలి చేసుకునే ఏరుకుల కులస్తులు నివసించే తుఫాన్ నగర్ కాలనీవాసులకు డిబిఆర్ సి వారు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం చాలా అభినందనీయమన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# వెలిగొండ పనులపై తీవ్ర అసంతృప్తి



– గడువులోగా పూర్తి చేయకపోతే కఠిన చర్యలు – అధికారులు, ఏజెన్సీలకు మంత్రి నిమ్మల హెచ్చరిక

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 12)

వారం రోజుల వ్యవధిలోనే రెండో సారి వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇటీవలే మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్, పడిన గండ్లు, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను ఇరిగేషన్ నిపుణుల బృందంతో కలసి మంత్రి నిమ్మల బుధవారం పరిశీలించారు. తను వచ్చి వారం రోజులైనా యుద్ధ ప్రాతిపదికన చేయాల్సిన డివాటరింగ్ పనులు, గండ్లు పూడ్చివేత పూర్తి కాకపోవటంతో 'ఇలా అయితే ఎలా అంటూ ' అసహనం వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన, ఫ్లోరైడ్ బాధిత ప్రకాశం జిల్లా ప్రజలకు న్యాయం చేయాలంటే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి తోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి చిరకాల స్వప్నం అన్నారు. 1996లో ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్టుకు భూమి పూజ జరిగింది అన్నారు. మూడు దశాబ్దాలు గడుస్తున్నా ఈ ప్రాజెక్టు పూర్తి కాకపోవడం పట్ల ఆయన అనేక సందర్భాల్లో ఆవేదన చెందారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆయన ఈ ప్రాజెక్టు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి 2026లో ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు అన్నారు. ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉన్నా, ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టిన ఏజెన్సీలకి, పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న అధికారులకు స్పందన లేకపోతే ఎలా అని మంత్రి రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసిన గత ప్రభుత్వం మాదిరి ఇప్పుడు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కుదరదన్నారు. మొద్దు నిద్ర వీడనాడాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఫీడర్ కెనాల్ మొత్తం 19వేల మీటర్ల పొడవులో 12 వేల మీటర్ల పొడవు లైనింగ్ పూర్తయింది అన్నారు. మిగిలిన ఏడు వేల మీటర్ల లైనింగ్ పూర్తి కి నెలకు 600 మీటర్లు వంతున చేస్తే గాని నిర్దేశిత గడువు 2026 కల్లా పూర్తి కాదన్నారు. అలాగే జంట సొరంగాలలో లైనింగు, బెంచింగ్ తదితర అన్ని పనులు ప్రారంభించేందుకు, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఏజెన్సీని, అధికారులను ఆదేశించారు. రూ. 456 కోట్లతో చేపట్టే ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ఈ నెలలోనే ప్రారంభించి, వచ్చే సీజనకు పూర్తి చేయమని నొక్కి చెప్పారు. ఈ పనుల విషయంలో ఎట్టి అశ్రద్ధ చేసినా, (తరువాయి 4లో...)

# రేషన్‌కి బదులు వాటర్ క్యాన్..!

తూకంలో మాయాజాలం
శతకోడు రేషన్ షాపులో వాటర్ క్యాన్‌తో తూకం
బియ్యం బదులు నగదు చెల్లింపు...!
లబ్ధిదారులకు అందని బియ్యం
వేలి ముద్రలు వేసినా అందని వైనం
ఆ వైపు కన్నెత్తి చూడని అధికారులు
డీలర్‌పై విచారరణ చేపట్టాలని కోరుతున్న గ్రామస్తులు



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 12)

మండలంలోని శతకోడు గ్రామంలో రేషన్ షాపు డీలర్లు పేదల రేషన్ పై చేస్తున్న మోసం ఆలస్యంగా వెలుగు చూసింది. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమ లాభాల సాధనంగా మార్చేసి, కార్డుదారులను మోసం చేస్తున్న తీరు స్థానికులను షాక్‌కు గురి చేస్తోంది. గ్రామస్తుల సమాచారం మేరకు శతకోడు గ్రామంలోని ఓ రేషన్ దుకాణంలో బియ్యం తూకం వేయాల్సిన స్థానంలో డీలర్ వాటర్ క్యాన్లను ఉంచి తూకం చూపిస్తున్నాడు. దీంతో లబ్ధిదారులకు తగినంత బియ్యం అందడం లేదు. అంతేకాదు, కొంతమంది కార్డుదారుల వేలిముద్రలు తీసుకుని బియ్యం ఇవ్వకుండా వారికి నగదు బదిలీ చేస్తూ డీలర్ సొమ్ము చేసుకుంటున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే బియ్యం తూకానికి బదులుగా కాటా మీద వాటర్ బబుల్ పెట్టి బరువు చూపించి, బియ్యం ఇవ్వకుండా లబ్ధిదారులను మోసం చేస్తున్నారట. ఈ వ్యవహారం పై గ్రామస్థులలో ఆగ్రహం నెలకొంది. వేలిముద్రలు వేసిన తర్వాత కూడా బియ్యం అందకపోవడం, బదులుగా కిలోకు రూ.15లు చొప్పున నగదు ఇవ్వడం వంటి అవకతవకలు బహిర్గతమయ్యాయి. పేదలకు అందాల్సిన బియ్యాన్ని రేషన్ గూడెంలోనే డీలర్లు అమ్ముకొని వస్తున్నారని బహిరంగంగానే వినిపిస్తున్నా, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవటం ఆశ్చర్యం వేస్తుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం ఒక షాపులో జరిగే మోసం కాదని, మండలంలోని అన్ని రేషన్ షాపుల్లో కూడా ఇలాంటి అక్రమాలు భారీగా జరుగుతున్నట్లు సమాచారం. కొందరు కూటమి నాయకుల ఆశీస్సులతో ఈ రేషన్ దందా మరింత విస్తరిస్తోందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు తమకు రావాల్సిన వాటాలు సక్రమంగా అందుతుండడంతో తనిఖీలు చేయకపోవడం, ఫిర్యాదులను పట్టించుకోకపోవడం వలన డీలర్లు మరింత మోసానికి పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. పేదల కడుపునింపే రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు ఇలా దోచుకోవడం ప్రజల్లో తీవ్ర అసహనాన్ని కలిగిస్తోంది. మేము వేలిముద్ర వేస్తే బియ్యం ఇవ్వడం లేదు. డబ్బులు ఇస్తున్నారు. మాకు డబ్బులు కాదు, బియ్యం కావాలి అని గ్రామంలోని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఈ ఘటన వెలుగులోకి రావడంతో జిల్లా సివిల్ సప్లై అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారులు వెంటనే స్పందించి సదరు డీలర్ పై విచారణ జరపాలని, కఠిన చర్యలు

4



అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు
మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు
ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

# జిల్లాలో 47,345 గృహాలు పూర్తయిన 19,284 గృహాలు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 12)

రాబోయే మూడున్నర సంవత్సరాలలో సొంత ఇల్లు లేని వారు ఎవ్వరు ఉండకూడదన్నదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్క ఆనందబాబు తెలిపారు. ప్రధాన మంత్రి అవాజ్ యోజన 1.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం వేమూరు మండలం,చదలవాడ గ్రామ నందు నూతన గృహప్రవేశం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తో కలసి గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే మూడున్నర సంవత్సరాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వము ద్వారా ఇల్లు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు.ప్రధాన మంత్రి అవాజ్ యోజన 1.0 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహముల నిర్మాణము పూర్తి చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా రాయచోటి నియోజకవర్గం లో గృహ ప్రవేశాల ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. భాగంగానే ఈరోజు మనం వేమూరు మండలం చదలవాడ గ్రామంలో జిల్లా కలెక్టర్ తో కలసి రెండు ఇండ్లు ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశం సొంత ఇల్లు లేని వారికి ఇబ్బందులు తొలగించాలని ఆలోచనతో తీసుకున్నటువంటి పథకం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకమని అందు లో బాగంగా నియోజకవర్గంలో అర్హులైన వారి అందరికీ గృహాలు నిర్మించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 13,162 గృహాలు మంజూరు చేయగా అందులో 3879 గృహాలు పూర్తి చేయడం జరిగిందని, మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని వాటిని కూడా వెంటనే పూర్తి చేయాలని గృహ నిర్మాణ సంస్థ అధికారులకు ఆదేశాల ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. మనం అధికారంలోకి వచ్చిన 15 నెలలోనే 3879 గృహాలు పూర్తి ఇండ్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. చదలవాడ గ్రామం నందు ధనంజయ,కోటేశ్వరరావు గృహాలను జిల్లా కలెక్టర్ తో కలసి ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణానికి సంబంధించి బీసీ, ఎస్సీలకు రూ. 50 వేలు చొప్పున, ,ఎస్టీలకు 75 వేలు అదనంగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని, అదేవిధంగా మహిళా సంఘాల లో ఉన్నవారికి రూ.30 వేల లోన్ కూడా మంజూరు చేయడం జరిగిందని దాంతో గృహాలను పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అనేక పథకాలను అందజేస్తుందని వాటిని కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇల్లు నిర్మాణంతో పాటుగా వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గోకుల షెడ్, ఉపాధి హామీ పనులు, పండ్ల తోటలు, కోళ్ల, గొర్రెలు పెంపకం వంటి పథకాలను ప్రభుత్వ అందజేస్తుందని వాటిని ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇండ్ల స్థలం ఉన్న వారికి రెవెన్యూ శాఖ ద్వారా ప్రొఫిషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాలలో సర్వే నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ వరకు 60 శాతం ఇండ్లు పూర్తి చేయడం జరిగిందని, నవంబర్ డిసెంబర్ మాసాల్లో 80 శాతం పూర్తి చేసేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పి డి వెంకటేశ్వర్‌రావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగిరెడ్డి, ఆర్డీఓ యన్ రామలక్ష్మి, తహశీల్దార్, యంపిడిఓ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# నేడు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడుగా చిట్యాల వెంగల్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 12)

టిడిపి యర్రగొండపాలెం మండల నూతన అధ్యక్షుడుగా చిట్యాల వెంగల్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ పదవికి నాలుగు నెలల క్రితం పలువురు టిడిపి నాయకుల పేర్లు పార్టీ రాష్ట్ర కార్యాలయానికి యర్రగొండపాలెం ఇన్ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పేర్లు పంపించారు. అందులో భాగంగా యర్రగొండపాలెం మండలంలోని ప్రజల అభిప్రాయం టిడిపి రాష్ట్ర కార్యాలయం సేకరించింది. ఎక్కువ శాతం మంది చిట్యాల వెంగల్ రెడ్డి వైపు మొగ్గినట్లు యర్రగొండపాలెం టిడిపి కార్యాలయానికి రాష్ట్ర టిడిపి కార్యాలయం సమాచారం ఇచ్చింది. ఇందులో భాగంగా ఈ నెల 13న గురువారం యర్రగొండపాలెం టిడిపి కార్యాలయంలో చిట్యాల వెంగల్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం యర్రగొండపాలెం మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, టిడిపి కుటుంబ సభ్యులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. టిడిపి మండల అధ్యక్షుడిగా తాను ఎన్నికైనందుకు మండలంలోని అందరికీ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించి కార్యకర్తల అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన ఎర్రగొండపాలెం ఇంచార్జ్ రాష్ట్ర పార్టీ నాయకులకు తెలుగుదేశం పార్టీకి కృతజ్ఞత కలిగి ఉంటానని చిట్యాల వెంగల్‌రెడ్డి అన్నారు.



# సొంత ఇంటితో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం లభిస్తుంది

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 12)

సొంత ఇంటితో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. అందుకే అర్హులందరికీ సొంత ఇల్లు నిర్మించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ( 2024 జూన్ ) రాష్ట్రవ్యాప్తంగా పూర్తిచేసిన మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం బుధవారం చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాస్థాయి కార్యక్రమాన్ని ఒంగోలు నగరంలోని కేశవరాజు కుంట ప్రాంతంలో హౌసింగ్ అధికారులు నిర్వహించారు. కలెక్టర్ తో పాటు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, (తరువాయి 4లో...)





## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన హెచ్‌జేఎల్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు గారపాటి గోపీ చంద్ ప్రకాష్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 12)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని మంగళగిరి కేంద్ర కార్యాలయంలో హెచ్‌జేఎల్ఏ (చరిత్ర జూనియర్ లెక్చరర్ల సంఘం, ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర అధ్యక్షులు గారపాటి గోపీ చంద్ ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో హిస్టరీ, సివిక్స్, సివిక్స్, హిస్టరీ కంబైన్డ్ పోస్టులలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్స్ రెండు సబ్జక్ట్స్ బోధించటానికి ఇబ్బంది పడుతున్నారని ఒక సబ్జెక్టుకు అతిధి అధ్యాపకులను నియమించమని కోరుతూ వినతి పత్రం అందజేశారు. వారి వినతికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

# వెలిగొండ పనులపై తీవ్ర అసంతృప్తి









నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2026 చివరి కల్లా వెలిగొండ పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నేను నిరంతరం పర్యవేక్షణ చేస్తానన్నారు. బాధ్యత గల ప్రభుత్వం, జవాబుదారీతనం గల ప్రభుత్వం, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వంలో మనందరం ఉండటం గర్వకారణంగా భావించాలని నిర్మాణ ఏజెన్సీకి, అధికారులకు హితవు పలికారు. వెలిగొండ మనందరి హయాములో పూర్తయితే ప్రకాశం జిల్లా ప్రజలకు మనం ఎంతో మేలు చేసిన సంతృప్తి ఎల్లవేళలా ఉంటుందనని రామానాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ సిఈ శ్యాం ప్రసాద్, ఎస్ఈ అబుతాలేం, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.








# జిల్లాలో 47,345 గృహాలు పూర్తయిన 19,284 గృహాలు









## ఒంగోలులో వైఎస్సార్‌సీపీ నిరసన






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 12)
మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలులో నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సూచనలతో ఒంగోలు సమన్వయకర్త చుండూరి రవిబాబు ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పీపీపీ పేరుతో కూటమి ప్రభుత్వం అవినీతికి పాల్పడుతుందని ఆరోపించారు. పేద ప్రజల వైద్య విద్య కోసం తీసుకువచ్చిన మెడికల్ కళాశాలను ప్రవేటీకరణ చేయడం ఏమిటని చుండూరి రవిబాబు ప్రశ్నించారు. రాష్ట్ర సంపదను చంద్రబాబు నాయుడు ప్రవేటు వ్యక్తులకు దోచి పెడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్, ఆళ్ల రవీంద్రరెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు నగిరికంటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌కి బదులు వాటర్ క్యాన్..!

కార్డుదారులు డిమాండ్ చేస్తున్నారు. ఇలా అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే పేదలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ బియ్యం గల్లంతవుతుంది అని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై సదరు డీలర్‌ను ప్రశ్నించగా మీరు ఏం చేయాలనుకుంటే అది చేసుకోండి మమ్మలిని ఎవరూ ఏమి చేయలేరని బాహాటంగా చెప్పడంతో అధికారులు ఏ విధంగా సదరు డీలర్‌కు దాసోహం అయ్యారో అర్థం చేసుకోవచ్చు. రేషన్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకం దెబ్బతినకుండా, పేదల హక్కులు కాపాడేలా జిల్లా కలెక్టర్ కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

## జనగణన 2027 ప్రీ టెస్ట్‌ను పక్కాగా నిర్వహించాలి

### రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ జె నివాస్





(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 12)
జనగణన-2027 ముందస్తు ప్రణాళికలో భాగంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంపిక చేసిన పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 7వ వార్డులు (13, 14, 15, 16, 17, 18, 20)లో నవంబర్ 10 నుండి 30 వరకు ప్రీ-టెస్ట్ మొదటి దశను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ జె నివాస్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో మాట్లాడుతూ సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన ఇళ్ల స్థితి, కుటుంబ యజమాని వివరాలు, అలాగే తాగునీరు, మురుగునీటి పారుదల, మరుగుదొడ్లు, వంటగది లభ్యత, రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కార్ వంటి సౌకర్యాలపై మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలు సేకరించబడతాయని తెలిపారు. సేకరించిన వివరాలను మొబైల్ యాప్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలని ఆయన సూచించారు. వార్డు 18, 20ల్లో ఎన్యూమరేటర్లు యాప్ ద్వారా భవనాల జియో-ట్యాగింగ్ విధానాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, అవసరమైన సూచనలు అందించారు. అనంతరం, ప్రీ-టెస్ట్ ప్రాముఖ్యత, జనగణన డేటా విలువపై ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ జనగణనను ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని, అన్ని వివరాలను మొబైల్ యాప్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, జనాభా గణన అసిస్టెంట్ డైరెక్టర్ ఎం శ్రీనివాసరావు, పొదిలి కమిషనర్, ఛార్జ్ ఆఫీసర్ కె ఎల్ నారాయణరెడ్డి, తహసీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, జనాభా గణన అధికారులు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సొంత ఇంటితో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం లభిస్తుంది

నగర మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 7372 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, వీటి లబ్ధిదారులకు రూ.17.77 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. అదేవిధంగా వివిధ నిర్మాణ దశలు పూర్తి చేసుకున్న 11,443 మంది లబ్ధిదారులకు రూ.18.36 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించినట్లు చెప్పారు. గతంలో రూ.1.80 లక్షలతో పోల్చితే ప్రధానమంత్రి ఆవాస్ యోజన - 2.0 పథకం కింద రూ.2.50 లక్షలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పాతవారికి కూడా ఈ పెంపును వర్తింప చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీ.వీ.టీ.జీ (చెంచు) లకు ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను వినియోగించుకుని అర్హులందరూ ఇల్లు నిర్మించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు ఉండాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒంగోలు నియోజకవర్గంలో 400 ఇళ్ల నిర్మాణం పూర్తయింది అన్నారు. లబ్ధిదారులకు రూ.95 లక్షల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. అదేవిధంగా వివిధ దశలలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న 721 మందికి రూ.1.86 కోట్ల ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. టిడ్కో ఇళ్లను కూడా త్వరలోనే లబ్ధిదారులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పేదలకు ఇళ్ల నిర్మాణంతోపాటు ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను సమర్ధంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కాలనీలో అంతర్గత రోడ్లను నిర్మించేలా చర్యలు తీసుకుంటామని ఆయన ప్రకటించారు. అదేవిధంగా ముక్తినూతలపాడుకు కూడా రోడ్డు వేయిస్తానని చెప్పారు. నగరంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రతి మూడు నెలలకు ఒకసారి తాను జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉడా ఛైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ గృహప్రవేశాలు చేస్తున్న పేదల జీవితాలలో ఇది ఒక పండుగ రోజు అని వ్యాఖ్యానించారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యానికి ఈ గృహప్రవేశాలే ఒక నిదర్శనమని అన్నారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ పేదల ఆకాంక్షలను నెరవేర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్ల నిర్మాణాన్ని కూడా చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులందరూ ఈ అవకాశాలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. తొలుత ఇల్లు మంజూరు అయిన పి రమాదేవి, శ్రీనివాసరావు దంపతుల గృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటి నిర్మాణం పూర్తి అయిన బి సుభాషిణి, కోటేశ్వరరావు దంపతులకు ఇంటి తాళపు చెవి అందించి, ప్రభుత్వం తరఫున నూతన వస్త్రాలను కూడా వీరు అందజేశారు. కొత్తగా ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులకు కూడా సంబంధిత పత్రాలను ఈ సభా కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# కందుకూరులో జన సునామీని తలపించిన వైయస్ఆర్ సీపీ నిరసన కార్యక్రమం

**నిరసన హోరుతో మార్మోగిన కందుకూరు**
**భారీగా తరలివచ్చి నిరసన తెలియజేసిన**
**విద్యార్థి, యువజన విభాగం నేతలు**
**మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా**
**సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు మార్మోగిన నినాదాలు**
**వైద్య విద్యను ప్రైవేటీపరం చేయడం దుర్మార్గం**
**మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా**
**మధుసూదన్ యాదవ్**
**నేతృత్వంలో దిగ్విజయంగా సాగిన నిరసన ర్యాలీ**

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 12)**
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా కందుకూరు పట్టణంలో బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు కధం తొక్కారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా బయలుదేరి సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకొని అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య రంగాన్ని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీస్తుందని, ప్రభుత్వ వైద్య రంగాన్ని ప్రైవేటు పరం చేసి వ్యాపారమయం చేస్తుందని తీవ్రంగా ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీ ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించిందని దానిలో భాగంగా నియోజకవర్గంలో సంతకాలను సేకరిస్తూ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.అందులో భాగంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్య భద్రత లేకుండా చేస్తుందని,దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని కూడా అటకెక్కించింది, మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ తన బినామీలకు వైద్య విద్యను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. వైయస్ జగన్మోహన్రెడ్డి అందరకు వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజ్లను కూటమి ప్రభుత్వం తెగనమ్ముతుందని విమర్శించారు.దీన్ని వ్యతిరేకిస్తూ ప్రజల నుంచి సంపూర్ణ మద్దతును కూడగట్టి ప్రజారోగ్య వ్యవస్థను కాపాడుకుంటామని తెలిపారు. విద్య,వైద్యంపై జగన్మోహన్ రెడ్డి పేద వర్గాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త మెడికల్ కాలేజీలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కూటమి ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకతను గవర్నర్ కు తెలియజేయునున్నామని, ప్రైవేటీకరణ ఆగే వరకు ఈ సంతకాల ఉద్యమతో పాటు వివిధ విధాలుగా ప్రజా నిరసనను తెలియజేస్తూనే ఉంటామని అన్నారు. పట్టణ అధ్యక్షుడు ముస్లిం మైనారిటీ నాయకుడు షేక్ రఫీ కక్షపూరిత ధోరణితో అధికార పార్టీ ఎమ్మెల్యే వ్యవహరించడం దుర్మార్గమైన విషయం అని అన్నారు. న్యాయబద్ధంగా బిఎస్ఎన్ఎల్ టెండర్ను దక్కించుకొని లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వ్యాపారం చేసుకుంటే వ్యాపారస్తులను రోడ్డును పడేసే విధంగా అధికారి పార్టీ అండదండలతో మున్సిపాలిటీ వారు వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ గా ఉండి ప్రజల పక్షాన నిలబడినందుకు వ్యక్తిగతంగా రఫీ పై తప్పుడు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు . ఇప్పటికే నియోజకవర్గంలో అవినీతి ఎమ్మెల్యే ఆఫీసు నుండి ప్రారంభమైందని ఇసుక మట్టి కల్తీ మద్యం పేకాట శిబిరాల్లో కమీషన్లు దండుకుంటున్నారని పేదల నోటికాడి చౌక బియ్యాన్ని బహిరంగంగా అమ్ముకుంటున్నారని విమర్శించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ర్యాలీని ప్రారంభించారు. దళిత బడుగు బలహీన వర్గాల నాయకుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఉలవపాడు మండల కన్వీనర్ నన్నం పోతురాజు, వలేటి వారిపాలెం మండల కన్వీనర్ అనుమోలు లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వర్ రెడ్డి ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు,జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్తూరు హరికోటేశ్వరరావు, జిల్లా లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ జిల్లా లీకల్ సెల్ ఎం ప్రసాద్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ షేక్. సుల్తాన్, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు ఎస్ పవన్ కుమార్, లీగల్ నాయకులు సుబ్బరామయ్య, జిల్లా సెక్రెటరీ పాశం కొండయ్య, చీమల వెంకటరాజా, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచెర్ల ధనకోటి,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గేరా మనోహర్, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యరమాల నాగభూషణం, యువజన విభాగం అధ్యక్షులు మద్దసాని నవీన్ కృష్ణ,ఐటీ వింగ్ అధ్యక్షులు పాలవల్లి అమర్నాథ్ రెడ్డి,నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు ఉచ్చులూరి రవీంద్ర, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు కర్పూరపు అశోక్, సోషల్ మీడియా అధ్యక్షులు కాపులూరి మధు సూదన్, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు నగల నారయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు దగ్గుమాటి కోటయ్య,పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి, కూరపాటి వెంకటరామిరెడ్డి, బద్దిపూడి జయరావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు, మైనారిటీ అధ్యక్షులు షేక్ రహీం, సోషల్ మీడియా జిల్లా వైస్ ప్రెసిడెంట్ దొడ్డంరెడ్డి మదన్మోహన్ రెడ్డి, పులిచర్ల పవన్ కుమార్ రెడ్డి, వికలాంగుల విభాగం నియోజకవర్గ అధ్యక్షులు బద్దిపూడి ప్రభాకర్ రావు, వికలాంగుల జిల్లా సెక్రెటరీ మల్లీబోయిన శివకృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు జంగిలి సుబ్బారావు, దత్తాత్రేయ, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, రామాంజ నేయులు, కొల్లిపర శ్రీనివాసులు, గుర్రం రఫీ, షేక్ రహీం, మస్తాన్వలి, నాగూర్ బాబు, షేక్ సుల్తాన్, సయ్యద్ జిలాని, నవాజ్ షరీఫ్, దేవరకొండ ఆదిలక్ష్మి, కొత్తగొర్ల వసంత లక్ష్మి, ధరణి తదితరులు పాల్గొన్నారు.








## అండర్ 16 సంవత్సరాల కబడ్డీ పోటీలలో విజేతలైన క్రీడాకారులను అభినందించిన కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 12)**
అండర్ 16 కబడి పోటీలలో రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లా మొదటి స్థానంలో నిలవడం చాలా గర్వంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. విజేతలైన క్రీడాకారులను బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇటీవల కడపలో నిర్వహించిన 35వ రాష్ట్ర స్థాయిలో అండర్ 16 బాల, బాలికలకు నిర్వహించిన కబడి పోటీలలో బాపట్ల జిల్లాకు చెందిన బాయ్స్ విభాగంలో రాష్ట్ర స్థాయి లో మొదటి స్థానంలోను, బాలికలు మూడవ స్థానం లో నిలవడం చాలా సంతోషంగా గర్వాంగా ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను వారి కోచింగ్ ఇచ్చిన కోచ్ లను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. విజేతలైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో వివిధ రకాల క్రీడలలో నైపుణ్యం కలిగిన క్రీడాకారుల ను గుర్తించి మంచి క్రీడాకారుల ను తయ్యారు చేయాలని డిఎస్డిఓ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఏ ఆటలలో ఎక్కువ ఇంట్రస్ట్ ఉందని విజేతలైన క్రీడాకారుల ను కలెక్టర్ అడగా కబడి, కో కో, వాల్ బాల్, బ్యాట్ మెంట్ వంటి ఆటలలో ఇంట్రస్ట్ ఉందని వారు కలెక్టర్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ శ్రీనివాసులు, విజేతలైన కబడ్డీ క్రీడాకారులు, కోచ్లు తదితరులు ఉన్నారు.

## పుణ్య కర్మలే మోక్ష హేతువులు భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు ఎంవిఎస్ శాస్త్రి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 12)**
ఈ లోకంలో తల్లిదండ్రులకు పుత్ర సంతానం పట్ల ఆపేక్ష అధికం, ఒక్క మగ నలుసు కోసం వారు పడే ప్రయాస అంతా ఇంతా కాదు. పుత్రుడు వంశోద్ధారకుడని పుత్రులు లేని దంపతులకు ఉత్తమ గతులు కలుగవని శకుంతల నిండు సభలో రాజైన దుష్యంతునితో పలికిందని భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు ఎంవిఎస్ శాస్త్రి పేర్కొన్నారు. ఒంగోలు దక్షిణం బజారులోని శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి వారి ఆలయంలో ఏర్పాటైన ధార్మిక ఉపన్యాస కార్యక్రమంలో శాస్త్రి పలు విషయాల గురించి భక్తులకు వివరించారు. తల్లిదండ్రులు దైవ స్వరూపాలని మహాభారతంలో ధర్మవ్యాధుడు స్పష్టం చేశాడని తల్లిదండ్రుల సేవలో తరించి ఆ పుణ్య విశేషం వల్ల త్రికాలజ్ఞానం పొందగలిగాడని శాస్త్రి వివరించారు. వృద్ధులైన తల్లిదండ్రుల మాట వినకుండా బయలుదేరిన కౌశికుని తపస్సు మధ్యలోనే భగ్న మైందని శాస్త్రి వివరించారు. భాగవతం నవ విధ భక్తి మార్గాల గురించి తెలియ చెప్పిందని శాస్త్రి తెలిపారు. ఎవరికి నచ్చిన మార్గంలో వారు దైవాన్ని ఉపాసించి మోక్షాన్ని ఉత్తమ గతులను పొందవచ్చు అని ప్ర బోధించారు. వేణుగోపాలస్వామి ఆలయ నిర్వాహకులు, అర్చకులు శ్రీనివాసాచార్యులు, లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, తదితరులు ఎంవిఎస్ శాస్త్రిని సత్కరించారు.

## మాగుంట రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 12)**
బుధవారం కంబాలపాడు శ్రీ అంకాళమ్మ తల్లి దేవస్థానంలో రాష్ట్ర తెలుగుదేశంతెలుగుదేశం పార్టీ యువ నాయకులు, యువ పారిశ్రామికవేత్త, విద్యావేత్త, మృదుభాషి, నిగర్వి మాగుంట రాఘవరెడ్డి జన్మదినవేడుకలు తెలుగుదేశం,జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దేవస్థానంలో బిట్స్ – విద్యాసంస్థలు అధినేత, జిల్లా టిడిపి నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, కంబాలపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కల్లూరి రవికుమార్రెడ్డి, జనసేన పార్టీ యువ నాయకుడు గురిశెట్టి భార్గవ నాయుడు అంకాల పరమేశ్వరి తల్లికి మాగుంట రాఘవరెడ్డి తరపున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు (కుమారుడు) విద్యావేత్త, యువ పారిశ్రామికవేత్త మాగుంట రాఘవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ అంకాలమ్మ తల్లి, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వార్ల ఆశీస్సులు, కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని, రాఘవరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని, ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. మాగుంట కుటుంబం ప్రకాశం నెల్లూరు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతంలో మాగుంట ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక విద్యా సంస్థలు స్థాపించి పేదవిద్యార్థులకు విద్యాదానం చేశారని, త్రాగు నీటి సౌకర్యం లేని గ్రామాలలో వేసవి కాలంలో ట్యాంకర్ల ద్వారా అనేక కుటుంబాలకు నీళ్లు సరఫరా చేశారని గుర్తు చేశారు. మాగుంట కుటుంబం ప్రజలకు సేవ చేయడంలో ఎప్పుడూ ముందుంటుందని వివరించారు.



## 14 నుంచి 20 వరకు జిల్లా 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 12)**
ఈ నెల 14 నుండి 20 వరకు 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు జిల్లా, దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం రాత్రి జిల్లా కలెక్టరేట్ లోని న్యూ విసి హాల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ వారు ప్రచురించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 20 వరకు 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సహకార వారోత్సవాలను "ఆత్మ నిర్భర్ భారత్కి సహకార సంఘాలు వాహనాలు" అనే నినాదంను , 2025 సహకార వారోత్సవాల సందర్భంగా కేంద్రప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఐక్యరాజ్య సమితి, ఈ సంవత్సరం ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి, ఇతర జిల్లా అధికారులు, సహకార శాఖ కార్యాలయ సూపరెండెంట్లు, సుధాకరరావు, శివ చైతన్య, వెంకటేశ్వర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీల ప్రమాణస్వీకారం













**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, నవంబర్ 12)**
మండల కేంద్రమైన మద్దిపాడులోని టిడిపి కార్యాలయంలో ఆయా గ్రామాల నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మందపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ సూచనలతో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ నాయకత్వంలో మండల, క్లస్టర్, యూనిట్, అనుబంధ, గ్రామ, బూత్ కమిటీలను ప్రకటించినట్లు తెలిపారు. పదవులు పొందిన నాయకులు అందరూ టిడిపి పార్టీ పటిష్టత కోసం పాటుపడాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సూచించారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా పదవుల పొందిన నాయకులు మాట్లాడుతూ ఈ పదవులు కేటాయించిన ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాయకుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మండల అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావును పియస్ఆర్, పదవులు పొందిన నాయకులు పదవులు పొందిన నాయకులు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ముందుగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు అడకా స్వాములు, టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, గడ్డం రవి, జయంత్, రమేష్, నూతనంగా పదవులు పొందిన ఆయా గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## చెన్నై స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 12)**
చెన్నైలోని ప్రముఖ సంస్థ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, కందుకూరు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో 30మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను సాధించి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారు. మూడు దశల కఠినమైన ఎంపిక ప్రక్రియ అప్టిట్యూడ్ టెస్ట్, టెక్నికల్ ఇంటర్వ్యూ, మరియు హెచ్.ఆర్ రౌండ్‌లలో విద్యార్థులు తమ సాంకేతిక జ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యం, ఆత్మవిశ్వాసంతో ప్రతిభ చూపారు. ఎంపికైన వారికి సంవత్సరానికి 3 లక్షల ప్యాకేజ్ ప్రకటించగా, ఈ నియామకాన్ని సంస్థ హెచ్ఆర్‌లు శబనేష్, రుబేష్ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె విజయ్ మాట్లాడుతూ మా విద్యార్థులు ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. వారి విజయమే మా కళాశాల ప్రతిష్టను నిలబెట్టే బలం. ఈ ఫలితం నాణ్యమైన బోధనకు నిదర్శనమని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్ట రవి కుమార్ మాట్లాడుతూ ఈ అద్భుత ఫలితానికి విద్యార్థుల కృషి, ఫ్యాకల్టీ మార్గదర్శకత్వం, ప్లేస్‌మెంట్ టీమ్ శ్రమ కారణం. ఇది విద్యార్థుల కెరీర్‌లో బలమైన ఆరంభం అవుతుందన్నారు. ఈ విజయవంతమైన డ్రైవ్‌ను అకాడమిక్ ఇన్‌చార్జ్ మీరవలి, డాక్టర్ విక్రమ్, సహిత్య, సుమలత, భరద్వాజ్ సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.

## స్పందన ఫౌండేషన్ ద్వారా ఛార్జింగ్ వీల్ చైర్ బహూకరణ



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 12)**
పుల్లలచెరువు గ్రామం ఎస్సీ పాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయరామిరెడ్డి చూపిన మానవతా హృదయం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. అదే పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తున్న రావూరి దానమ్మ భర్త రావూరి యేసోబు పుట్టుకతోనే వికలాంగుడై నడవడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జయరామిరెడ్డి మంచి మనసుతో చీరాలకు చెందిన తన స్నేహితుడు శ్రీనివాసరావును సంప్రదించగా, ఆయన చొరవతో అమెరికాలో ఉద్యోగ రీత్యా ఉన్న దాత కూనం అంజిరెడ్డి సహకారంతో “స్పందన ఫౌండేషన్” ద్వారా దాదాపు 30,000 విలువైన ఛార్జింగ్ వీల్ చైర్‌ను అందించే ఏర్పాట్లు చేశారు. కూనం అంజిరెడ్డి సేవా దృక్పథంతో పేదలకు సహాయం చేయాలని ఒక మంచి ఆలోచనతో స్పందన ఫౌండేషన్‌ను స్థాపించి, ఆ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే ఎన్నో పేద కుటుంబాలకు సాయం అందించారు. ఆ సేవా కార్యక్రమాల పరంపరలో భాగంగా ఈసారి యేసోబుకు కూడా ఛార్జింగ్ వీల్ చైర్‌ను బహూకరించడం జరిగింది. చీరాల నుండి తమ సొంత వ్యయంతో వీల్ చైర్‌ను పుల్లలచెరువుకు తీసుకువచ్చి బుధవారం ప్రధానోపాధ్యాయుడు జయరామిరెడ్డి చేతులమీదుగా యేసోబుకు బహూకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది స్పందన ఫౌండేషన్ సేవను ప్రశంసిస్తూ ఇలాంటి దాతృత్వం సమాజానికి ఆదర్శం అంటూ అభినందనలు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించిన ఎస్ఐ నరసింహారావు

### మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 12)**
జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా కంభం ఎస్ఐ నరసింహారావు తమ సిబ్బందితో కలిసి కంభం నుండి అర్ధవీడు రోడ్డు మార్గంలో ఆకస్మికంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీలలో, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనదారులపై మోటారు వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానా ఒక్కోసారి జరిమానాతో పాటు జైలు శిక్ష రెండూ పడే అవకాశం ఉందని. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలను తరచుగా కొనసాగిస్తామని ఎస్ఐ నరసింహారావు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పేదల పక్షపాతి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 12)**
తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పేదల పక్షపాతి అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మార్కాపురం



పట్టణంలో 15వ వార్డ్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో భాగంగా పేద ప్రజలకు పక్క గృహాల మంజూరు పత్రాలను, ఆయా గృహాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభించినందుకు వైసిపి నాయకులు కోటి సంతకాల సేకరణ చేస్తున్నారా లేక మార్కాపురం జిల్లా ఇవ్వకుండా వైసిపి ప్రభుత్వం మోసం చేసినందుకు కోటి సంతకాల సేకరణ చేస్తున్నారా, లేక మార్కాపురం మెడికల్ కాలేజ్‌ని పూర్తి చేసినందుకు కోటి సంతకాల సేకరణ చేస్తున్నారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. నిజమైన పేదల పక్షపాతి ప్రభుత్వం తెలుగుదేశంపార్టీ అని ఇకనైనా వైసీపీ నాయకులు డ్రామాలు ఆపాలని ఆయన వారిని కోరారు.





## 109 పక్కా గృహాల నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 12)**
పొదిలి పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలోని 10వ వార్డు నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ, ప్రధానమంత్రి ఆవాస యోజన(అర్బన్) 2.0 కింద మంజూరైన 109 పక్కా గృహాల నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, పొదిలి ఏఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, యూనిట్ ఇంచార్జి గౌస్, వార్డు అధ్యక్షుడు పాశం సుబ్బయ్య, కార్యదర్శి మహబూబ్ బాషా, లబ్ధిదారులు బయ్యా శ్రీనివాసులు, మదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ 2019-2024 వ సంవత్సరంలో ప్రధాన మంత్రి ఆవాస యోజన అర్బన్ 1.0 క్రింద మంజూరయి నిర్మాణ దిశలో ఆర్థిక ఇబ్బందుల వలన ఆగిపోయిన కట్టడాలకు తిరిగి నిర్మాణం చేసుకోవటానికి ప్రభుత్వం వారు బీసీ, ఎస్సీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, చెంచులకు రూ.1 లక్ష రూపాయలు, 4 దఫాలుగా బిల్లులు చెల్లిస్తారని తెలిపారు.

# ఢిల్లీలో పేలిన బాంబు పేలుడు కేసులో ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### మత విద్వేషాలను రెచ్చగొట్టే విధానాలను మానుకొని ఉగ్రవాదంపై దృష్టి పెట్టాలి




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 12)
ఈ నెల 10వ తేదీన ఢిల్లీ మహానగరంలో ఎర్రకోట పక్కనే జరిగినటువంటి బాంబు పేలుడు కేసులో ప్రాణాలు కోల్పోయిన 12 మంది మృతికి కారకులైన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఉగ్రవాద చర్యలను పసిగట్టడంలో కేంద్ర నిఘా ప్రభుత్వం, హోం శాఖ పూర్తిగా వైఫల్యం చెందిందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కే. జకరయ్యలు తెలిపారు. బుధవారం ఉగ్రవాద చర్యలను నిరసిస్తూ సమావేశంలో వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజధానిలోని ఢిల్లీ నగరంలోని ఇటువంటి పేలుళ్లు జరుగుతుంటే మారుమూల ప్రాంతాలలో శాంతి భద్రతలు ఎలా కల్పించగలరో కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని, ఢిల్లీ నగరానికి చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో అనేక పేలుడు పదార్థాలు తుపాకులు బయటపడటం, నెట్వర్క్ సంస్థల ద్వారా చూస్తుంటే చాలా తీవ్రమైనటువంటి చర్యలకు ఉగ్రవాదులు దాడులకు ప్రయత్నించడం చేసినట్టు తెలుస్తుందని వారన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం యొక్క నిఘా సంస్థలు ఎందుకు పసిగట్ట లేకపోతున్నాయో కేంద్ర ప్రభుత్వం పెద్దలు సమాధానం చెప్పాలని వారు కోరారు. అదేవిధంగా కేంద్రంలో నక్సలైట్లను ఉక్కు పాదంతో అణచివేస్తామని చెప్పే కేంద్ర హోం మంత్రి అమిత్ షా గారు ఉగ్రవాదులను ఎందుకు అనచలేకపోతున్నారు సమాధానం చెప్పాలని దీనిని పునర్ ఆలోచించుకోవాలని, మోడీ, అమిత్ షాలు ఉగ్రవాదులను ప్రేరేపిస్తున్నారా లేక అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారు అర్థం కావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధానికి చిహ్నమైన ఎర్రకోట పక్కనే 12 మందిని ఉగ్రవాదులు ప్రజలను పొట్టన పెట్టుకోవడం బాధాకరమని , దీనిపైన ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా ఆలోచించి నిఘా సంస్థలను అలర్ట్ చేసి ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి వాళ్లను కోర్టు ముందు నిలబెట్టి శిక్ష పడే విధంగా, ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. పై సంఘటనలన్నీ చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిఘా సంస్థలన్నీ నిద్ర వ్యవస్థలో ఉన్నాయని వీటిని సరిగా పనిచేయాల్సిన కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందో సమాధానం చెప్పాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సంఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయిన వారందరి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, వృద్ధులకు ఒక్కొక్కరికి కోటి చొప్పున పరిష్కారం ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. కేంద్ర హోం మంత్రి మత విద్వేషాలను రెచ్చగొట్టే విధానాన్ని మానుకొని తన ఆధీనంలో ఉన్న హోం శాఖను సక్రమైన పద్ధతిలో వ్యవహరించే విధంగా చూడాలని హితువు పలికారు. కేంద్ర నిఘా సంస్థలు, హోం శాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో రెండుసార్లు అత్యున్నత స్థాయి సమావేశాలు జరిగినప్పటికీ ఈ పేలుడు సంఘటన వెనక ఉన్న ఉగ్రవాదులను పట్టుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని వారి ఆరోపించారు. తక్షణమే 12 మంది మృతికి కారకులైన ఉగ్రవాదులను పట్టుకొని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు అనిల్, ఏరియా కమిటీ సభ్యులు రామరాజు, బాబు, విజయరావ్, జయరామరాజు, నారాయణ, చంద్రపాల్, శివరాం, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం పై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 12)**

ప్రతి రైతు సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసె విధంగా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం బాపట్ల మండలం ముత్తాయపాలెంలోని లోటస్ పాండ్ రిసార్ట్ నందు రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ పై నిర్వహిస్తున్న ఐదు రోజుల జిల్లాస్థాయి ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ విభాగం వారు ఏర్పాటు చేసిన స్టాలు, 9 సార్వత్రిక సూత్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయం చేసే పద్ధతులను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా వాతావరణాన్ని కాపాడుకోవచ్చని, మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని ఆయన అన్నారు. ప్రకృతి వ్యవసాయం 365 రోజులు ఉండటం వల్ల నిరంతరం డబ్బు సంపాదించవచ్చని ఆయన అన్నారు. పెట్టుబడి తగ్గుతుందని, గ్రామాలు పచ్చదనాన్ని సంతరించుకుంటాయని, ప్రకృతి వ్యవసాయం వలన పంటలు తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుంటాయని ఆయన అన్నారు. సేంద్రీయ పద్ధతి ద్వారా కాకుండా సాధారణ పద్ధతిలో పంటలు వేసినట్లయితే అవి తుఫాను కారణంగా దెబ్బతింటాయని, ఇటీవల కురిసిన మొంథా తుఫాను కారణంగా జిల్లాలో వ్యవసాయ పరంగా 370 కోట్లు నష్టం వాటిల్లిందని, అది ప్రభుత్వం పై భారం అని ఆయన అన్నారు. నష్టం జరగకుండా ఉన్నట్లయితే ఆ డబ్బుతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే కార్యక్రమాలకు ఉపయోగపడేదని ఆయన అన్నారు. సేంద్రీయ పద్ధతి వలన భూమి యొక్క నాణ్యత పెరుగుతుందని, ఎన్నో లాభాలు ఉన్నాయని, జిల్లాలోని రైతులందరూ సేంద్రీయ పద్ధతిలోనే వ్యవసాయం చేయాలని ఆయన అన్నారు. జిల్లాలోని రైతులందరికీ సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసే విధానం పై శిక్షణకు చాలా సమయం పడుతుందని ఆయన అన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు మిగిలిన వారికి తెలిపేందుకు ఒక రోల్ మోడల్‌గా ఉండాలని ఆయన అన్నారు. అందరిని సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయుటకు ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సంక్షిప్త మార్గదర్శిని, ప్రకృతి వ్యవసాయం వివిధ పంటలలో పురుగులు, తెగుళ్ల నివారణ యాజమాన్య దీపిక ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ అక్బర్ హుస్సేన్, జిల్లా ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారి అన్నపూర్ణ, బాపట్ల తహసిల్దార్ సలీమా, తదితరులు పాల్గొన్నారు.





# నేడు ఐదు మండలాల టీడీపీ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 12)**

యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు, పెద్దదోర్నాల, పెద్దారవీడు మండలాల టీడీపీ అధ్యక్షులుగా నియమితులైన చిట్యాల వెంగళరెడ్డి, మేకల వలరాజు, పోట్ల గోవిందు,షేక్ మహబూబ్ సాహెబ్, మెట్టు శ్రీనివాసరెడ్డిలు ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు యర్రగొండపాలెంలోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండలాలలోని గ్రామ, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, వివిధ విభాగాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 12)**

జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ న్యూ వి.సి హాల్ నుండి రహదారుల అభివృద్ధి,పర్యాటక శాఖ స్వదేశీ దర్శన్, నిజాంపట్నం షిప్పింగ్ హార్బర్, ఆక్వాపార్క్ తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓడరేవు నుండి పిడుగురాళ్ల వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి నిర్మాణానికి అవసర మైన భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. గుంటూరునుండి నిజాంపట్నంవరకు రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆయన చెప్పారు. పర్చూరు వాగు దగ్గర కప్పల వాగు డ్రైన్ ను పంట పొలాల్లోకి నీరు వెళ్లే విధంగా కాలువలు నిర్మించాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో స్వదేశీ దర్శన్ పథకం క్రింద సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం ప్రభుత్వంమామంజూరు చేసిన రూ.97 కోట్లతో పనులు చేపట్టాలని ఆయన అధికారులకు చెప్పారు. సూర్యలంక బీచ్ లో నిర్మాణాలు చేపట్టడానికి అవసర మైన ఆక్రమణలు తొలగించి పర్యాటక శాఖ అధికారులకు సహకరించాలని కలెక్టర్ చెప్పారు. సూర్యలంక వద్ద పెరవలి డ్రైన్ ను అభివృద్ధి చేయడానికి అనుమతులు మంజూరుచేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు కలెక్టర్ చెప్పారు. నిజాంపట్నం షిప్పింగ్ హార్బర్ పనులు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. షిప్పింగ్ హార్బర్ పనులకు చెల్లించవలసిన పెండింగ్ బిల్లులను చెల్లించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని ఆయన చెప్పారు.



నిజాంపట్నంలో సమగ్ర ఆక్వాపార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆక్వా పార్క్ పనులను అధికారులు ప్రతివారము పరిశీలించాలని ఆయన చెప్పారు. చీరాలలో 23 కోట్ల రూపాయలతో ప్రభుత్వం మంజూరు చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్ పనులను పూర్తి చేయడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మత్స్యశాఖ డి డి గాలి దేవుడు, ఆర్ అండ్‌బీ శాఖ డిఈఈ శ్రీనివాసరావు, పర్యాటక శాఖ డిఈఈ కుమార్, డిస్ట్రిక్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# సోషియల్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ ఆన్ న్యుమోనియా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 12)**

ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా "సోషియల్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ ఆన్ న్యుమోనియా" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లోని వి సి హాల్ నందు సోషియల్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ ఆన్ న్యుమోనియా పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. న్యుమోనియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చిన్నారుల్లో న్యుమోనియా మరణాలను తగ్గించేందుకు టీకాలు, శుభ్రత, సమయానుకూల వైద్యం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి యం, హెచ్ ఓ డాక్టర్ విజయమ్మ, వైద్యశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 25 వేలు విలువచేసే 500 కాటన్ క్లాత్ బ్యాగ్ లను జనవిజ్ఞాన వేదికకు అందజేసిన ఆకుపాటి వెంకటేష్





**(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 12)**

స్థానిక పద్మావతి గెస్ట్ హౌస్ నందు జన విజ్ఞాన వేదిక వారి అధ్వర్యంలో ప్లాస్టిక్ నియంత్రణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్ని. తదుపరి ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ రూ.25,000లు విలువ గల ప్లాస్టిక్ రహిత 500ల కాటన్ క్లాత్ బ్యాగ్‌లను జన విజ్ఞాన వేదిక వారికి అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల జ్ఞాన విజ్ఞాన వేదిక పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు అన్ని సౌకర్యాలు ఏర్పటు చేయాలి

## జిల్లా కలెక్టర్ వి వినోద్‌కుమార్





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 12)**

మానసిక వికలాంగులకు కావలసిన అన్ని సౌకర్యాలను, సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ విద్యాశాఖ అధికారులకు సూచించారు. బుధవారం బాపట్ల నగర మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మానసిక వికలాంగుల యొక్క యోగక్షేమాలను, ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రంలో వారికి అందించే వైద్య సేవలు, సిబ్బంది వివరాలు, అందుబాటులో గల పరికరముల గురించి ఆయన అధికారులను ఆరా తీశారు. నగర పురపాలక ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంను త్వరలో పురపాలక ప్రాథమిక ఉన్నత పాఠశాలకు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. మానసిక వికలాంగులకు కావలసిన సౌకర్యాలను వారి తల్లిదండ్రులను అడిగి వెనువెంటనే వాటిని ఏర్పాటు చేయాలని ఆయన విద్యాశాఖ అధికారులకు సూచించారు. వారికి కావాల్సిన సౌకర్యాలను తెలుసుకొని డిఇఓ ద్వారా 24 గంటల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయంనకు ఈ ఆఫీస్ ద్వారా పంపాలని ఎంఈఓ ను ఆయన ఆదేశించారు. సౌకర్యాల కల్పనకు అయ్యే ఖర్చును సర్వ శిక్ష అభియాన్ నిధులనుండి వెచ్చించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, బాపట్ల మండల విద్యాధికారి నిరంజన్, ఐఇడి కోఆర్డినేటర్ జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమం లేదు – అభివృద్ధి లేదు

# రెడ్ బుక్ రాజ్యాంగమే నడుస్తుంది






### యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, వైసీపీ సీఈసీ సభ్యులు చింతలచెరువు ధ్వజం

### యర్రగొండపాలెంలో వైసీపీ శ్రేణుల ఆందోళన

### వైయస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 12)**

పేద విద్యార్థులకు వైద్య విద్యను, నిరుపేదలకు మల్టీ స్పెషాలిటీ వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో సీఎం వైయస్ జగన్, ఒకేసారి 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వేగంగా పనులు పూర్తి చేయడంతో, ఆయన హయాంలోనే 5 మెడికల్ కాలేజీలు ప్రారంభమై అడ్మిషన్లు కూడా కొనసాగాయి అని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలో మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ పై వైఎస్ఆర్సిపి శ్రేణులు వెత్తున ఎగిసిపడ్డారు. అనంతరం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ పులివెందుల, పాడేరు కాలేజీలు కూడా దాదాపు పూర్తి కాగా, గత ఏడాది 2024–25లో అడ్మిషన్లు జరగాల్సి ఉంది. పాడేరులో షెడ్యూల్ ప్రకారం అడ్మిషన్లు జరగ్గా, పులివెందుల కాలేజీలో కూడా 50 సీట్లకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) అనుమతి ఇచ్చింది. అయితే ఆ సీట్లు వద్దంటూ కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ఎన్ఎంసీకి లేఖ రాశారు. అలా వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లారు. తన హయాంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఏర్పాటు చేయని సీఎం చంద్రబాబు, రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన 10 మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం అంటూ ప్రయివేటుపరం చేసేందుకు సిద్ధమయ్యారని మండిపడ్డారు.

వైసీపీ సీఈసీ సభ్యులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలను చేపట్టి, అందులో 7 కాలేజీలను దాదాపుగా పూర్తి చేశామని గుర్తుచేశారు. రాష్ట్రంలో బడాబాబులకు ఒక్క రూపాయికే ఎకరా భూమి చొప్పున కట్టబెడుతున్న కూటమి ప్రభుత్వానికి మెడికల్ కళాశాలల కోసం నిధులు కేటాయించే పరిస్థితి లేకపోవడం అత్యంత దారుణమన్నారు. ఏడాదికి రూ. వెయ్యి కోట్లు ఖర్చు చేస్తే కొన్ని కోట్ల మంది పేదలకు ఆధునిక వైద్యం, పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు. దీన్ని నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం పేరుతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అందులో భాగమే కోటి సంతకాల సేకరణ, అసెంబ్లీ, జిల్లా కేంద్రాల్లో నిరసన ర్యాలీలు అన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతి పత్రాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికార ప్రతినిధులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.








# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### యర్రమోతు శ్రీనివాసులు

### పశు పోషకులకు 50 శాతం సబ్సిడీతో పశు దాణా పంపిణీ






**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, నవంబర్ 12)**

మండల కేంద్రమైన మర్రిపూడి పశువైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ మంచికల మణి శేఖర్ అధ్యక్షతన పశు దాన పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్రిపూడి సొసైటి త్రిమన్ కమిటీ చైర్మన్ మరియు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని సబ్సిడీ ద్వారా రైతు పశు పోషకులకు దాన అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపిపి గొంటు హనుమరెడ్డి, పశు వైద్యశాఖ సిబ్బంది ఎన్ శ్రీమన్నారాయణ, గోపాలమిత్ర పోతురాజు, సీహెచ్ కార్తీక్, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న ప్రకాశం పోలీసులు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 12)**

శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్ళు, ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో బుధవారం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించడమే కాకుండా, మోటార్ వాహనాల చట్టం ప్రకారం నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే హెల్మెట్, సీటు బెల్టు ధరించకపోవడం, త్రిబుల్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై ఎం.వి చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారు. పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ కొనసాగిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, గంజాయి వంటి మాదకద్రవ్యాల మరియు ఇతర అనుమానిత వస్తువులు రవాణా జరగకుండా నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# ఆటిజం కేంద్రం ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలి





### కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 12)**

బాపట్ల మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆటిజం కేంద్రం ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం, బాపట్ల మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని నూతన భవనంలో తాత్కాలికంగా ఆటిజం కేంద్రం నిర్వహణ కొరకు కేటాయించిన గదులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో మానసిక వికలాంగుల కొరకు శాశ్వత ఆటిజం కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. ఆటిజం కేంద్రంను మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో భవన నిర్మాణం కొరకు స్థల సేకరణ చేయాలని, ఆ స్థల సేకరణ విషయంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు.

ఆటిజం భవన నిర్మాణం కొరకు ప్రభుత్వం సుమారు 28 లక్షల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. బాపట్ల మండలంలోని ఈస్ట్ పిన్నిబోయిన వారి పాలెంలో జిల్లా క్రీడల సముదాయ నిర్మాణం కొరకు జిల్లా క్రీడల సంస్థకు అందజేసిన సర్వేనెంబర్ 1515 లోని 7 ఎకరాల 55 సెంట్ల భూమిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా 7 ఎకరాల 55 సెంట్లు భూమికి సంబంధించిన వివరాల పై జిల్లా కలెక్టర్ బాపట్ల మండల రెవెన్యూ అధికారిని ఆరా తీశారు. క్రీడల సముదాయంలో ఏర్పాటు చేయబోయే క్రీడల వివరాల పై సంబంధిత అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. క్రీడల సముదాయ నిర్మాణం కొరకు డిపిఆర్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ బాపట్ల మండల రెవెన్యూ అధికారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల రెవెన్యూ అధికారి సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, ఐఈడి కోఆర్డినేటర్ జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 12)

సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు ఈ ప్రభుత్వం పరిష్కరించని క్రమంలో నవంబర్ 24 వ తేదీ జిల్లా కలెక్టరేట్ల ఎదురు పోరాట దీక్ష , డిసెంబర్ 10వ తేదీ చలో ఎస్పీడి నిరసన కార్యక్రమాలు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ప్రకాశం జిల్లాలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ చేయాలని నిర్ణయించాము. దానికి రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి కళ్యాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్‌ని కలిసి నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు, బాలకృష్ణ, శ్రీదేవి, హేమలత, సంపత్, శ్రీనివాసరావు, శేఖర్, సుధ, సులోచన, హరిత, ప్రవీణ్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 19 జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థిని లక్ష్మీ అక్షరను అభినందించిన డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 12)

అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఇటీవల కడప జిల్లా రైల్వే కోడూరులో జరిగినటువంటి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో కందుకూరు కు చెందినటువంటి బి.లక్ష్మి అక్షర బంగారు పతకం సాధించి ఈనెల 14వ తేదీ నుండి 19వ తేదీ వరకు జమ్మూ కాశ్మీర్లో జరగబోవు జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక అయిందని జిల్లా కార్యదర్శి మాస్టర్ ఎస్.కె అబ్దుల్ సలాం తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారిణి అక్షరను, కోచ్ పి అఖిల్ ని డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, బి ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కర్, బి నరేంద్ర బాబు, కార్యదర్శి అబ్దుల్ సలాం, తదితరులు అభినందించారు.

## ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచితంగా యూపీఎస్సి సివిల్స్ కోచింగ్

నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 12)

ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 340 మంది నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు యూపీఎస్సి సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కి ఉచిత శిక్షణ ఇవ్వనున్నాం. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 4 నెలల శిక్షణా కాలంలో (10.12.2024 నుంచి 10.04.2026 వరకు) అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తాం. ఈ నెల 13 నుంచి 16 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడతాయి. అభ్యర్థులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తాం, మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, మరిన్ని వివరాలకు ఏపీ స్టడీసర్కిల్.ఏపీసీఎఫ్ఎస్ఎస్ వెబ్ సైట్‌ని సంప్రదించాలని మంత్రి స్వామి తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ







(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 12)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం స్వయంగా వారి ఇళ్ళకు వెళ్ళి మరీ పంపిణీ చేశారు. చెక్కులు పొందిన వారిలో పొదిలి మండలం కొల్లూరి చిన్న మహానంది (కాటూరివారిపాలెం) రూ.56,441లు, పొల్లా నరసింహారావు (కాటూరి వారిపాలెం) రూ.40,350లు, గొల్లపూడి వెంకట సుబ్బులు (బుచ్చన్న పాలెం) రూ.55,000లు, జవ్వాజి వేణు (కంబాలపాడు) రూ.37,114లు, పోలుదాసు నారాయణమ్మ (కంబాలపాడు) రూ.41,884లు, వీరిశెట్టి శ్రీనివాసులు (ఓబులక్కపల్లి) రూ.20,000లు, బత్తిన సుబ్బమ్మ (పోతవరం)కి రూ.55,000, బత్తిన చిన్న రామయ్య (పోతవరం) రూ.44,534, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు (సల్లూరు) రూ.31,743లు, చిన్నపురెడ్డి సుదర్శన (ఏలూరు) రూ.37,142లు, కొత్తపులి ప్రతాపరెడ్డి (అన్నవరం) రూ.40,350లు, దుద్దుకుంట గంగయ్య (అన్నవరం) రూ.25,166లు, రావి చిన్న నరసింహం (అన్నవరం) రూ.67,100లు, దరిమడుగు రమేష్ (ఆముదాలపల్లి) రూ.23,841లు, మద్దిరాల పెద్ద నరసయ్య (ఆముదాలపల్లి)



రూ.73,769లు మొత్తం రూ.6,43,434ల చెక్కులను అందజేశారు. అనంతరం వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. మీకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాన్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎళ్ళవేళలా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, శివాలయం కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, పొదిలి ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, మాజీ



ఎంపిటిసి సభ్యురాలు గునుపూడి మాధవి, పొదిలి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బిట్స్ కళాశాల డైరక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, తానికొండ వెంకట్రావు, ఇతర పార్టీ నాయకులు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం పౌరుని విధి

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 12)

చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం, రాజ్యాంగం గురించి తెలుసుకొని దాన్ని అనుసరించడమనేది భారతదేశంలోని ప్రతి ఒక్క పౌరుని విధి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి అన్నారు. జాతీయ న్యాయ సేవ సేవాధికార సంస్థ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఒంగోలు పట్టణంలో పివిఆర్ బాలికల పాఠశాల, పివిఆర్ బాలుర పాఠశాల, డిఆర్ఎం మున్సిపల్ హై



స్కూల్ నందు ప్రాథమిక హక్కులు, విధులు అనే అంశం మీద విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఒంగోలు నందు నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఈ రోజు అనగా 12. 11.2025వ తేదీన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మంచి చెడు మధ్య తారతమ్యం గురించి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడా నేర్పించాలని సమాజంలో జరుగుతున్న అనేక సంఘటనలను విద్యార్థులకు వివరిస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశం మీద విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కలిగించాలని అదే విధంగా న్యాయ సేవ అధికార సంస్థలు అందించే ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన కలగజేయడం వలన వారు సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం, షరీఫ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి రవిశంకర్, పి వీరరాఘవులు, న్యాయవాదులు ప్రమీల రాణి, గ్రేస్ కుమారి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతరైన విద్యార్థులు బి సాత్విక, ఎస్ సాయి పల్లవి, జీవి నందిని, కమల్ అగస్టీన్, జె చంద్రిక, టి రమ్య, సి హెచ్ సాత్విక్ నిస్సి, ఏ సందీప్, బి తిమ్మయ్యలను అభినందించారు.

## గ్రామాలలో పొలం పిలుస్తుంది

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 12)





పొదిలి మండలంలోని సూదన గుంట, తుమ్మగుంట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కంది పంట లో కలుపు విషయం లో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. భూసార పరీక్ష ఫలితాలను బట్టి ఎరువులు వాడుకోవాలని వారు తెలియజేశారు. ద్రవ రూపంలో ఉన్న నానో ఎరువులను అలాగే జీవన ఎరువులన వాడుట అలాగే శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు చూసిన పాటిస్తూ ఎరువులు వాడుకోవాలని తెలియజేశారు. ఎరువులకు పెట్టె ఖర్చులను తగ్గించి నికర ఆదాయం పెంచుకోవాలని తెలియజేశారు. అదే విధంగా రబీ లో సాగు చేసినటువంటి అన్ని పంటలను తప్పనిసరిగా ఈక్రాప్ చేయించుకోవాలి తెలియజేశారు అదే విధంగా ఈ క్రాప్ట్ చేయించుకోకపోతే ఇన్సూరెన్స్ గాని పంటలు అమ్ముకోవడం గాని వీలు ఉండదని తెలియజేశారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ బ్లాక్ బర్లిపొగాకు సాగు కూడా ఈ సంవత్సరం ప్రభుత్వం నిషేధంచడం జరిగిందని, పొగాకు సాగు ఏ రైతు కూడా సాగు చెయ్య కూడదని ముందు జాగ్రత్తగా వారు పొగాకు రైతులకి తెలియచేయడ మైనది. వైట్ బర్లీ సాగుచేసేటువంటి రైతులందరూ ముందస్తుగా సంబంధిత కంపెనీ వారికి తెలియజేసి దానికి సంబంధించిన బాండులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. అదే విధంగా వైట్ బర్లీ సాగు చేసే రైతులు సంబంధిత కంపెనీవారి దగ్గర నుండి బార్లీ పొగాకు అమ్ముకోవడానికి ఇబ్బంది అవుతుంది తెలియజేశారు కంపెనీవారు మీకు స్పందించినచో మండల వ్యవసాయ అధికారి గారికి తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా అన్ని ఆర్ఎస్కె పరిధిలో యూరియా స్టాక్ ఉన్నది. కావున సంబంధి మీ యొక్క ఆర్ఎస్కె వెళ్లి మీరే తీసుకుని వాడవలెను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకురాలు, రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాలుగా తయారు చేయాలి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 12)

వెలుగు డిఆర్డిఏ ఆఫీసు, పొదిలి నందు యాన్యువల్ యాక్షన్ ప్లాన్, బిజినెస్ డెవలప్మెంట్ ప్లాన్ పైన 11 మండలాల సిబ్బంది, పొదిలి మండల సమాఖ్య ఈసీ మెంబర్లకు మూడు రోజుల శిక్షణలో భాగంగా రెండవ రోజు శిక్షణ ప్రారంభించారు. రెండవ రోజు లో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మీరెడ్డి పాల్గొని గ్రామ సంఘ సభ్యులకు విజన్ యాక్షన్ ప్లాన్ ద్వారా తయారుచేసుకొని వాటిని బిజినెస్ రూపంలో తయారు చేయాలని తెలిపారు. అలాగే ఆదర్శ గ్రామం తయారు చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పొదిలి, దొనకొండ, కురిచేడు, మద్దిపాడు, చీమకుర్తి, వెలిగండ్ల, పొన్నలూరు, కొండేపి, సింగరాయకొండ, రాచర్ల, తర్లుపాడు మండలాల ఏపిఎంలు, ఎల్సిలు, సీసీలు, అకౌంటెంట్లు, జిల్లా ఐబి యాంకర్ పర్సన్ ఆదిశేషయ్య, ట్రైనర్స్ నాగులప్పలపాడు ఏపీఎం నరేంద్ర, అర్ధవీడు ఏపిఎం రమేష్, పొదిలి ఏపిఎమ్ గోపాలకృష్ణ, సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నిసా, సెక్రెటరీ సులోచన, కోశాధికారి అరుణ, పొదిలి మండల సమాఖ్య ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.









